BSNLEU

# బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్

# మంచి వేతన ఒప్పందం సాధించేందుకై పోరాటాలకు సిద్ధం కండి!

## మేనేజ్‌మెంటుతో కుమ్మక్కై, ఉద్యోగుల ప్రయోజనాలను కాలరాస్తున్న ఎన్ఎఫ్‌టిఇ/ఎఫ్ఎన్‌టిఓ కుట్రను/పుకార్లను ఓడించండి

**డిమాండ్లు:**

1) అత్యున్నత అధికారులతో సమానంగా ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి.
2) వేతన ఒప్పందం కాలపరిమితి ఐదు సంవత్సరాలే వుండాలి.

కామ్రేడ్స్,

1.1.2007 నాటి మూలవేతనానికి 68.8 శాతం డి.ఎ., దానిపై 30 శాతం వేతన పెరుగుదలతో బిఎస్ఎన్ఎల్‌లోని అధికారుల వేతనాలు సవరిస్తూ 5.3.2009న మేనేజ్‌మెంట్ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులలో 50% డి.ఎ. మూలవేతనంతో 1.1.2007న కలిపిన దానిని లెక్కలోకి తీసుకోలేదు. ప్రభుత్వం 2.4.2009న తిరిగి మరొక ఉత్తర్వు జారీచేస్తూ 50% డి.ఎ. మూలవేతనంతో కలిపితే వచ్చేదాన్ని లెక్కలోకి తీసుకొంటూ డి.ఎ.ని 78.2%గా తీసుకొని 1.1.2007 నాటి మూలవేతనంపై ఇవ్వాలని నిర్ణయించింది. ఈ విధంగా అధికారులు మరోసారి అరియర్స్ తీసుకొంటారు. అధికారుల వేతన సవరణ కంటే ముందుగానే వుద్యోగులు వేతన సవరణ ఒప్పందం కుదుర్చుకొని ఉంటే అధికారులకి ఎక్కువ వేతన పెరుగుదల, ఉద్యోగులకి తక్కువ వేతన పెరుగుదల మేనేజ్ మెంట్ ఇచ్చి వుండేది. ఈ రకమైన మోసాన్ని నివారించటానికే అధికారుల వేతన సవరణ జరిగేదాకా వేచి చూడాలని, వారి వేతన సవరణ జరిగిన తరువాత అధికారులతో సమానమైన వేతన పెరుగుదలని సాధించాలని బిఎస్ఎన్ఎల్ఇయు నిర్ణ యించింది. సిపిఎస్‌టియు ఆధ్వర్యంలో ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులతో కలిసి పోరాటం చేయటం ద్వారా బిఎస్ఎన్ఎల్ఇయు వేతన ఒప్పందం కాల పరిమితిని 10 సం॥ల నుండి 5 సం॥లకు తగ్గిస్తూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా 1.5.2008న ఉత్తర్వులు జారీ చేయించ గలిగింది. ఈ ఉత్తర్వుల తరువాత అధికారుల వేతన సవరణ కమిటి, ప్రభుత్వం మరియు బిఎస్ఎన్ఎల్ అధికారుల వేతన సవరణ కాలపరిమితిని ఏమీ పేర్కొనకుండా భవిష్యత్తుకు వదిలివేశాయి. (అధికారులకు ఈ కాలపరిమితిని ప్రభుత్వం నిర్ణయించవలసి వుండగా, ఉద్యోగులకు గుర్తింపు పొందిన యూనియన్‌తో మేనేజ్‌మెంట్ చేసుకొనే ఒప్పందం ప్రకారం కాలపరిమితి వుంటుంది.)

2.4.2009న బిఎస్ఎన్ఎల్ఇయుతో జరిగిన వేతన చర్చలలో మేనేజ్‌మెంట్ 10 సం॥ల కాలపరిమితికి 30% ఫిట్ మెంట్ బెనిఫిట్‌ని అంగీకరించేలా యూనియన్‌కి ఎరవేసింది.

అయితే బిఎస్ఎన్ఎల్ఇయు వేతన సవరణ 5 సం॥ల కాలపరిమితితో ఉండాలనీ, అధికారులతో సమానమైన వేతనం పెరుగుదల ఉండాలనీ కృత నిశ్చయంతో వుంది.

ఈ రకమైన వేతన ఒప్పందాన్ని సాధించగలిగితే ఉద్యో గుల వేతనాలు 1.1.2007న ఒకసారి మరల 1.1.2012న మరో సారి సవరించబడతాయి. కానీ ఒకవేళ 10 సం॥ల వేతన ఒప్పందాన్ని అంగీకరిస్తే మన వేతనాలు 2017లో సవరించ బడతాయి.

అధికారుల వేతన సవరణకు 10 సం॥ల వేతన ఒప్పంద నిబంధన ఏదీ లేనపుడు మేనేజ్‌మెంట్ అధికారులకు వేతన ఒప్పందం 10 సంవత్సరాలేనని దాన్ని మీకు వర్తింపజేస్తామని పేర్కొనటం ఎంతవరకు సబబు? దురదృష్టవశాత్తు 6.4.2009 న ఎన్ఎఫ్‌టిఇ/ఎఫ్ఎన్‌టిఓలు మేనేజ్‌మెంట్‌ను కలిసి వేతన ఒప్పందం 5 సం॥లుగా లేకపోయినా ఫరవాలేదన్నట్లు పేర్కొ న్నాయి. వేతన ఒప్పందంలో ఎలాంటి కాలపరిమితి పేర్కొన వద్దని చెప్పాయి.

డిపిఇ ఉత్తర్వుల ప్రకారం 5 సం॥ల కాలపరిమితితో వేతన ఒప్పందాలు కుదరవలసి ఉండగా, వారు ఇలాంటి ప్రతిపాదనలు చేయడంలో ఉద్దేశ్యం ఒక్కటే- 'ఉద్యోగుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా మేనేజ్‌మెంట్‌తో కుమ్మక్కు కావటం.'

సిఎండితో సహా అధికారులందరికీ 30% ఫిట్‌మెంట్‌కే అంగీకారం జరిగినా నిజానికి మరోరకంగా అత్యున్నత స్థాయి లోని జి.ఎం., డైరెక్టర్, సిఎండిల వేతన పెరుగుదల 40% నుంచి 71%గా ఉంది. కనుకనే 8.4.2009న జరిగిన వేతన చర్చలలో బిఎస్ఎన్ఎల్ఇయు ఉద్యోగులకు వేతన పెరుగు దల ఉన్నతస్థాయిలోని అధికారులతో సమానంగా వుండాలని వేతన ఒప్పంద కాలపరిమితి 5 సం॥లుగానే వుండాలని డిమాండు చేసింది.

ఈ డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులందరు కలిసి కట్టుగా పోరాటాలకు ఉద్యమించాలని బిఎస్ఎన్ఎల్ఇయు పిలుపునిస్తోంది.

అభినందనలతో...

BSNLEU

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

**.............................జిల్లా శాఖ**